మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం
20 నవంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

విద్యార్థినీ విద్యార్థులు బాధ్యతగా చదువుకొని అనుకున్న లక్ష్యాలు సాధించాలి.

- పిల్లల చదువుకు ఆర్థికంగా చేయూత అందించడం అభినందనీయం.
- ఐటీడీఏ పీవో బి.రాహుల్.

భద్రాచలం నవంబర్ 19 మన మీ వార్త:

ప్రతి విద్యార్థికి చదువు అనేది చాలా ముఖ్యమని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే కష్టపడి చదివి అనుకున్న గోల్ సాధించుకునే వరకు విశ్రమించకూడదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో చదువుకో తెలంగాణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మండలాలలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువు అనేది ఎంతో గొప్ప స్థితికి తీసుకొని వెళుతుందని, పిల్లలు పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులతో పాస్ అయితే ఈ మార్కులే డిగ్రీ, ఎంటెక్, బిటెక్ మరియు పై చదువులు చదవడానికి ఎంతో దోహదం చేస్తాయని, ఆ దిశగా విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు, మీ గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ



పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి విద్యాభ్యాసంపరంగా శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ వారు చేయూత అందించడం చాలా అభినంద నియమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా వీరు అందించిన ఆర్థిక సహాయాన్ని వృధా చేయకుండా మీ చదువులకే ఉపయోగించుకొని వృద్ధిలోకి రావాలని, తల్లిదండ్రులు కూడా ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలను బాగా చదివించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని అన్నారు. జడ్పీ పాఠశాలల పిల్లలకే కాకుండా ఆశ్రమ పాఠశాలలో కూడా 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని వారికి కూడా ఇటువంటి ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తే వారి విద్యాభివృద్ధికి కూడా తోడ్పాటు అందించిన వారు అవుతారని శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ వారికి సూచించారు.



అనంతరం నియోజకవర్గం మండలాల టాపర్లకు నగదు పురస్కారాలు అందించారు. నియోజకవర్గ టాపర్లు అశ్వరావుపేట కందుకూరు పూజిత, పినపాక గొంజి జేష్మ రమణిక, కొత్తగూడెం చానకుల లక్ష్మీ రమణిక కు లక్ష రూపాయల చొప్పున అలాగే 23 మండలాల టాపర్లకు పదివేల రూపాయల చొప్పున నగదు పురస్కారాలు అందించారు. వచ్చే సంవత్సరం జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించే విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించడం కొరకు సంబంధించిన వాల్పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, జేడియం హరికృష్ణ, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం సతీష్, ఏరియా మేనేజర్ ఉపేందర్, సిబ్బంది అరుణ్ కుమార్, ఆనంద్ కుమార్, నవీన్, కిరణ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలపై వివాదం..
న్యాయపరంగా జరగడం లేదంటూ వ్యాపారుల ఆరోపణలు.

భద్రాచలం నవంబర్ 19 మన మీ వార్త:

భద్రాచలం పట్టణంలో ఈ నెల 29న జరగనున్న శ్రీ సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగడం లేదని పట్టణ వ్యాపారులు బచ్చు శ్రీనివాస్, కల్కి వాసు, భరత్ ఆరోపించారు. ఎన్నికల నిర్వహణలో పలు అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని వారు విమర్శించారు. భద్రాచలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సుమారు 2 వేల మంది సభ్యత్వాలు కలిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు పూర్తి పారదర్శకంగా, న్యాయబద్ధంగా



నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల అధికారిని కూడా అందరి అంగీకారంతో పారదర్శకంగా ఎంపిక చేయలేదని ఆరోపించారు. ఎన్నికల నియమావళిలో లేని నిబంధనలను అభ్యర్థుల అంగీకార పత్రంలో చేర్చి, వాటిపై సంతకాలు చేస్తేనే పోటీలో కొనసాగేందుకు అవకాశం ఉంటుందని, లేనిపక్షంలో పోటీకి అనర్హులవుతారని చెప్పడం సరికాదని బచ్చు శ్రీనివాస్ పేర్కొన్నారు. తమను ఎన్నికల పోటీ నుంచి తప్పించేందుకు ఇలాంటి నిబంధనలు తీసుకొచ్చారని అనుమానం వ్యక్తం చేశారు. ఆగస్టు 2 నుంచి కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియలో అనేక అభ్యంతరాలు ఉన్నాయని, సుమారు 2 వేల మంది వ్యాపారుల సభ్యత్వాలకు సంబంధించిన నగదు మొత్తం బ్యాంకు ఖాతాలో జమ చేయలేదనే అంశంపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణ తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, కోర్టు ఇచ్చే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని బచ్చు శ్రీనివాస్ స్పష్టం చేశారు.

మా భూమి మాకు ఇవ్వండి.

- ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన గళం.
- ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇంట్ల జాగా ఇవ్వరా.
- ప్రభుత్వాన్ని నిలదీసిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి.
- ఇళ్ల స్థలాల కోసం ఖమ్మంలో జర్నలిస్టుల ఆందోళన.
- అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్టుల బైఠాయింపు.

ఖమ్మం నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:

ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇంటి జాగా రాకుండా చేస్తారా మా భూమి మాకు ఇవ్వండి. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం పొంది ఖమ్మం జర్నలిస్టులకు 23.2 ఎకరాల భూమిని కేటాయించింది.వాటిని జర్నలిస్టులకు పంచకుండా మూడేళ్ల పాటు కాలయాపన చేయటం ఏమిటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రభుత్వాన్ని నిలదీశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యూ జె టిజెఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్ లోనే అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత ప్రెస్ క్లబ్ నుంచి జర్నలిస్టులో బైక్ ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు.అక్కడినుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూ జె టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ రాజకీయాలతో జర్నలిస్టులకు ఎటువంటి సంబంధాలు లేవు. కానీ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని అమలు చేయమని అనేక రూపాలలో విజ్ఞప్తులు చేశాము. కానీ పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల బతుకులు మాత్రం మారటం లేదని ఆవేదన





వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం పొంది ఖమ్మం జర్నలిస్టులకు 23.2 ఎకరాల భూమిని కేటాయిస్తూ 147 జీవోను విడుదల చేసింది. ఆ భూమిని ప్లాట్లుగా విభజించి అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాల్సి ఉంది. కానీ ఆ భూమిని జర్నలిస్టులకు బదలాయింపు చేయకుండా ఈ ప్రభుత్వం మూడేళ్ల పాటు కాలయాపన చేస్తూ జర్నలిస్టుల జీవితాలతో ఆటలాడుతుందని మండిపడ్డారు. ఇంకా ఎంత కాలం చూడాలి ఇంకా ఎంతమంది చనిపోవాలి ఇప్పటికే ఖమ్మం జిల్లాలో 18 మంది జర్నలిస్టులు చనిపోయారు. వారి ఆశయాలు వారి కుటుంబ సభ్యుల ఆకాంక్ష నెరవేరకుండానే జర్నలిస్టులు చనిపోతుంటే ఇంకా ఎంతకాలం చూడాలని ఆవేదన వెల్లుబుచ్చారు. మా భూమి మాకు ఇవ్వండి లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఖమ్మం పర్యటనకు వచ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. మా భూమిని మాకు పంచడానికి మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటో జర్నలిస్టు లోకానికి తెలియజేయాలని, లేనిపక్షంలో ఈ పోరాటం ఆగదని, దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. జర్నలిస్టులు తలపెట్టిన నిరసన కార్యక్రమం జర్నలిస్ట్ వర్గాల్లో మరింత ఉత్సాహాన్ని, పోరాట పటిమను రగిల్చాయి. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్టులు బైఠాయించారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరు ఆగదని గళమెత్తారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గట్టికొప్పుల ప్రశాంత్ రెడ్డి , ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, బిగ్ టీవీ భాస్కర్, ఆర్ టి వి ఉదయ్ ,మందటి వెంకటరమణ, వనం నాగయ్య, కలువకోలను హరీష్ రావు, శ్రీధర్ శర్మ, రాజ్ న్యూస్ ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్ , కళ్యాణ్ , సాయి,నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, జర్నలిస్టు నేతలు జీవన్ రెడ్డి, కె.వి, మోహన్, ముత్యాల కోటేశ్వరరావు, పానకాల రావు, మీడియా ఇన్ఛార్జ్ తిరుపతి రావు,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, శేఖర్, నాగేశ్వరరావు, సుధాకర్,బాబు, ఫోటోగ్రాఫర్లు రాజు, మహేష్ , రవి, యూనియన్ నేతలు ఉత్కంఠం శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్, కూరపాటి నరేష్ ,బోనగిరి యాదగిరి,రేపాక యాదగిరి , హుస్సేన్, నాగశేఖర్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి.అప్పారావు, శ్రీధర్ ,పెంటి వెంకటేశ్వర్లు, రవి,జక్కుల వెంకటరమణ, బిక్షం, శ్రీను, పులి శ్రీను, లింగయ్య, ఐ ఎన్ బి రమేష్ , గణేష్ , మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, పాషా,వేణుగోపాల్, దాసు, రాంబాబు, మధు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా..
కుటుంబ బీమా పథకంపై అవగాహన.

చర్ల, నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యాలు, అర్హతలు, పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం గురించి తెలియజేసి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, అధికార ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే
లక్ష్యంగా పెద్ద ముసలేరు సర్పంచ్ వార్డ్ నెంబర్స్.

- పోలం మల్లికార్జునరావు 8వార్డ్ లో చేతిపంపు మరమ్మతులు సుహాసిని పాలకవర్గంపై గ్రామస్తుల హర్షం.

చర్ల నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పెద్ద ముసలేరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపుతోంది. గ్రామస్తులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతోంది. గ్రామ సర్పంచ్ సుహాసిని ఆదేశాల మేరకు 8వ వార్డు సభ్యుడు పొలం మల్లికార్జునరావు ఆధ్వర్యంలో వార్డులో పని చేస్తున్న మైనర్ రిపేర్లు చేతిపంపునకు మరమ్మతులు చేపట్టారు. స్థానిక ప్రజల నుంచి సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించి, చేతిపంపును మరమ్మతు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకున్నారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటి సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహించకుండా, సమస్య తెలిసిన వెంటనే స్పందించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్ సుహాసిని, 8వ వార్డు నెంబర్ పొలం మల్లికార్జునరావు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.
ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేయాలని, ఇదే విధంగా గ్రామంలోని ఇతర సమస్యలపై కూడా స్పందించాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

కామేపల్లి లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

- నివాళులర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు.



కామేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:

భారత తొలి మహిళ ప్రధాన మంత్రి,ఉక్కు మహిళగా కీర్తించబడిన స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లి లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని ఇందిరా గాంధీ విగ్రహం కు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు మాట్లాడుతూ.. మహిళల విద్య ఆత్మవిశ్వాసం దేశ పురోగతికి ఎంతో అవసరమని ఇందిరా గాంధీ చాటి చెప్పారని అన్నారు. ఆహార ధాన్యాల స్వయం అభివృద్ధి,దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని,మన స్వాతంత్రాన్ని దేశ ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె ఇచ్చిన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. దేశ ప్రధాన మంత్రిగా పనిచేసి కష్టకాలంలోనూ దేశ ఐక్యత సమగ్రతను కాపాడడమే మొదటి కర్తవ్యం మనీ ఇందిరా గాంధీ విశ్వసించారని అందుకే ఇందిరా గాంధీని భారత ఉక్కు మహిళ అని పిలుస్తారు అని అన్నారు. ఈ జయంతి వేడుకలలో డీసీసీ జిల్లా కార్యదర్శి ఫతే మహమ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ గబ్రు నాయక్,కాంగ్రెస్ జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,సర్పంచ్ గుగులోత్ భాష,ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి,మాజీ సర్పంచ్ లు అజ్మీర రాందాస్ నాయక్, కొర్ర ద్వాలి, అజ్మీర అర్జున, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సూదనపు కోటయ్య, భూక్య సీతారాములు, కోటయ్య, అజ్మీర చిన్న, భూక్య లక్ష్మణ్, అజ్మీర కుమార్, రాంబాబు, కొర్ర రాములు, కాళంగి చలమయ్య, అజ్మీర రవి, యన్నమాల సుశీల, కేశగాని శ్రీనివాస్ గౌడ్, సింగం వెంకన్న, పుచ్చకాయ అప్పారావు, ఖాసిం, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్' ఎన్నికలు న్యాయబద్ధంగా జరపాలి.

- ఏకపక్ష నిర్ణయాలు చెల్లవు.
- రిజిస్టర్డ్ కమిటీలో అందరికీ హక్కులుంటాయి.
- నిబంధనలు పాటించాల్సిందే.
- వ్యాపార వర్గాలు ఆలోచించాలి.
- బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్.

భద్రాచలం నవంబర్ 19 మన మీ వార్త:



భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు న్యాయబద్ధంగా జరపాలని, ఏకపక్ష నిర్ణయాలు సబబు కాదని , వ్యాపార వర్గాలు కలిసి ఉండాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల నిర్వహణలో గత పదేళ్లుగా సందిగ్ధత నెలకొనడం ఎంతవరకు సమంజసం అన్నారు.
ఇటీవల ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు పూనుకున్నప్పటినుంచి జరుగుతున్న పరిణామాలు ఒక వర్గానికి కొమ్ముకాస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నట్లుగా ఉంటున్నాయని 'రావులపల్లి" అభిప్రాయం వ్యక్తం చేశారు.
నామినేషన్ ప్రక్రియ జరిగి, స్క్రూట్ నీ ముగిసి, గుర్తులు కేటాయించే సమయంలో కొందరిని ఎన్నికల పోటీ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ఇన్నేళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నో సంస్థల ఎన్నికలు చూసామని, ఇటువంటి చిత్రమైన నిర్ణయాలు ఎన్నడూ...ఎక్కడ లేవన్నారు. రిజిస్టర్ కమిటీలో అందరికీ హక్కులు ఉంటాయని ఇది గమనించాలని సూచించారు.
సభ్యత్వ నమోదు ప్రక్రియలోనే కొంత అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. రిజిస్టర్ బాడీ ఎన్నికలు నిర్వహించాలంటే. రెవిన్యూ అధికారులకు సమాచారం అందించాలని, అటువంటిదేమీ చేయకపోవడం ఎన్నికల కమిటీకి అవగాహన రాహిత్యమేనని ఆయన దుయ్యబట్టారు.
ఎన్నికల నిబంధనలను అడుగడుగున తుంగలో తొక్కారని, తమవారిని అందలం ఎక్కించేందుకే కుట్రలు జరిగాయని వెల్లడించారు. వ్యాపార వర్గాలు విజ్ఞతతో ఆలోచించాలని, ఇటువంటి కుయుక్తులను తిప్పి కొట్టాలని, అందరూ కలిసిమెలిసి ఉండాలని 'రావులపల్లి' ఆకాంక్షించారు.

ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తుపల్లి మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రతిభ.



సత్తుపల్లి నవంబర్ 19 మీ వార్త టౌన్ రిపోర్టర్:

సత్తుపల్లి ఖమ్మం జిల్లా మధిరలో నిన్న జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తుపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు.
జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచిన క్రీడాకారులను మరియు వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల పీఈటీ డి. మహర్షి ని పాఠశాల ప్రిన్సిపాల్ వై. శేషగిరి రావు ప్రత్యేకంగా అభినందించి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ 10 మంది లబ్ధిదారులకు రూ.2,14,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చెక్కుల అందజేత.



భద్రాచలం నవంబర్ 19 మన మీ వార్త:

గురువారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై 10 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.2,14,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి చేతుల మీదుగా అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు తెలిపారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:

1. తంగెళ్లపల్లి నాగశిల్ప -- రూ.16,000 -- లింగపురం, చర్ల.
2. లక్ష్మి సున్నం -- రూ.15,000 -- లింగపురం, దుమ్ముగూడెం.
3. నీలవేణి సాతునూరి -- రూ.18,000 -- సారపాక, బూర్గంపహాడ్.
4. బుడగం కోటేశ్వరరావు -- రూ.60,000 -- వేంకటేశ్వర కాలనీ, భద్రాచలం.
5. గుమ్మడి రమణ -- రూ.18,000 -- ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో, చర్ల.
6. కొత్రా శశికుమార్ -- రూ.16,000 -- గొంపల్లి, చర్ల.
7. సోయం సీతయ్య -- రూ.16,500 -- అడవిరామవరం, దుమ్ముగూడెం.
8. కొర్రాజుల సీతారత్నం -- రూ.26,000 -- కలివేరు, చర్ల.
9. సోండే గణపతి -- రూ.9,000 -- ప్రగళ్లపల్లి, దుమ్ముగూడెం.
10. పరపతి పద్మావతి -- రూ.20,000 -- దుమ్ముగూడెం మండలం.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ ఆశయాలే దేశాభివృద్ధికి మార్గదర్శకం.

- చర్ల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

చర్ల నవంబర్ 19 మీవార్త ప్రతినిధి:



భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను చర్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చర్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఇర్పా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యావత్ ప్రపంచం ఉక్కు మహిళగా కీర్తించిన ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు నేటికీ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆమె నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. గుడిసెలు లేని గ్రామాలు ఉండాలనే సంకల్పంతో పేదల అభ్యున్నతికి ఇందిరా గాంధీ విశేష ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఆమె ఇచ్చిన 'గరీబీ హటావో' నినాదం పేదల పట్ల ఆమెకున్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశం కోసం జీవితాంతం శ్రమించిన మహానాయకురాలు ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగించడమే ఆమెకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో ఇళ్ల పథకాన్ని అమలు చేస్తూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అలాగే, ఇందిరా గాంధీ కోడలు, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రచించిన పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, తద్వారా ఇందిరా గాంధీ జీవిత విశేషాలు, దేశం కోసం ఆమె చేసిన సేవలను మరింతగా తెలుసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందరి సురేష్, మేడిచర్ల కుమార్, ఉప్పరిగూడెం మాజీ సర్పంచ్ ఎలకం నరేంద్ర, దోమల రవికాంత్, పటేల్ వెంకటేశ్వర్లు, ముత్యాల సంపత్, కణితి శ్రీను, పూనెం వంశీ, శీలం శ్రీను, మచ్చా వెంకటేశ్వర్లు, మచ్చా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చర్లలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు పోలీస్ శాఖ కృషి అభినందనీయం.

- మారుమూల ప్రాంతానికి క్రీడల ద్వారా రాష్ట్రస్థాయి గుర్తింపు: కొండా చరణ్.

చర్ల నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఈ నెల 22వ తేదీన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్న నేపథ్యంలో నిర్వాహకులు క్రీడా మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్ గురువారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన చర్లలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించేందుకు ముందుకొచ్చిన పోలీస్ శాఖను అభినందించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాల ద్వారా చర్ల ప్రాంతానికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ స్థాయిలో పోటీలను చర్లలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అధికారులు చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. తాను ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా చర్ల అభివృద్ధి, గుర్తింపు పట్ల ప్రత్యేక అభిమానం, బాధ్యత కలిగి ఉన్నానని తెలిపారు. పోలీస్ శాఖ అంటే కేవలం శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాదని, ప్రజలకు చేరువవుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, సామాజిక బాధ్యతను చాటడం కూడా ముఖ్యమని అన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమిష్టి కృషి వంటి విలువలను నేర్పిస్తాయని వివరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు చర్లకు రావడం వల్ల స్థానిక యువతకు మంచి అవకాశాలు లభిస్తాయని, ఇతర ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను దగ్గరగా చూసి ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ పోటీలు భవిష్యత్తులో చర్లలో మరిన్ని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహించేందుకు పునాది కావాలని ఆకాంక్షించారు.
చర్ల ప్రాంతానికి క్రీడారంగంలో గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్న పోలీస్ శాఖ అధికారులకు, కార్యక్రమ నిర్వహణలో శ్రమిస్తున్న సిబ్బందికి, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 22న నిర్వహించనున్న వాలీబాల్ పోటీలను స్థానిక ప్రజలు, యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇది దీక్ష కాదు సింగరేణి కార్మికుడి గుండె ఘోష..డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య.

- పెండింగ్ సమస్యలు పరిష్కారం కోసం ఇల్లందు జీఎం కార్యాలయం ఎదుట ఎఐటియుసి నిరహరా దిక్ష.

ఇల్లందు నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:ం



ఇల్లందు ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో గురువారం కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం సామూహిక దీక్ష నిర్వహించారు ఈ దీక్షను డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో సామూహిక నిరాహార దీక్షలో కూర్చున్న ప్రతి ఒక్క కార్మిక సోదరుడి ముఖంలో కనిపిస్తున్నది ఆకలి కాదు... ఆత్మగౌరవం గని లోపల చెమట చిందించే చేతులు, ఇవాళ న్యాయం కోసం ప్లకార్డులు పట్టుకున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణికి రావాల్సిన 60 వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ప్రతి నెల మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి 100% ఇన్వాలిడేషన్ చేయాలని పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్లందరికీ వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని నియమాక పత్రాలు ఇవ్వకపోవడం తొ కుటుంబాలు గడవడం కష్టం గా మారింది అని అన్నారు. ఈ దీక్షలో కూర్చున్నది కొందరు కాదు, వేలాది మంది కార్మికుల ఆశ, ఆవేదన డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు దీక్ష అనంతరం వినతిపత్రాన్ని స్థానిక ఎస్ ఓ టూ జీఎం జాకిర్ హుస్సేన్ గారికి నాయకులు అందించారు ఈ కార్యక్రమంలో డిపెండెంట్ అభ్యర్థులు చెలిమల దుర్గా ప్రసాద్ ,ఎస్కే అఫ్ రొజ్ ,పాల్వాయి వేణుగోపాల్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎఐటియుసి జిల్లా సమితి సబ్యులు గుగులోత్ కృష్ణ, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా,ఫిట్ కార్యదర్శులు దాట్ల వేంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాలోత్ హరిసింగ్, జయరాజ్, వివి శ్రీనివాస్, మురహరి, అజ్మీరా కిషోర్, వీరస్వామి,పైడి రాజు, పర్వేజ్ అహ్మద్, ఎస్ రవి,సంతోష్ కుమార్,విష్ణు వర్ధన్, బొట్టు శ్రీనివాస్, గుగ్గిల్ల శ్రీనివాస్, తిరుపతి, సారయ్య. ఐఎన్టియుసి నాయకులు జే వేంకటేశ్వర్లు, లింగాల జగన్నాదం సంఘీభావం తెలిపారు. తదితరులు పాల్గొన్నారు..

గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం.

- రెండో విడతలో 13 ఇళ్ల నిర్మాణాల ప్రారంభం
- గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి.
- మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య భూమిపూజ.

కారేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రోత్సాహంతో గ్రామపంచాయతీలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యతో కలిసి లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. రెండో విడతలో రేగులగూడెం గ్రామపంచాయతీకి మొత్తం 13 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు వారు తెలిపారు.
చీమలవారిగూడెంలో లబ్ధిదారులు బర్మావత్ అశ్విని, రఘు దంపతులతో కలిసి ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రోత్సాహంతో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరూ ఆలస్యం చేయకుండా త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి ఈసం రవికుమార్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు చెవుల కళావతి, చీమల సర్వయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మధ్యబోయిన కోటయ్య, చెవుల భద్రయ్య, మధ్యబోయిన వెంకట నరసయ్య, బర్మావత్ శరీరం, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించిన ఎంపీడీవో



కారేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: మండల పరిధిలోని గాదెపాడు చీమలపాడు బాజ్మల్లయ్య గూడెం పాటిమీద గుంపు గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఎల్ త్రీ లో ఉన్న ఇళ్లను గురువారం ఎంపీడీవో బానోత్ పద్మ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఇళ్లను ఎల్ త్రీ నుండి ఎల్ వన్ కు మార్చేలా ప్రతిపాదనలు పంపుతామన్నారు. క్షేత్రస్థాయిలో ఇళ్లను పరిశీలిస్తూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విచారణ చేపట్టామన్నారు. అదేవిధంగా పాడు యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉత్తరనగా అందచేసిన టీ షర్ట్ లను ఎంపీడీవో విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్వతహాగా సమాజ అభివృద్ధికి విద్యార్థివిద్యార్థినీలను ప్రోత్సహించాలని చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదపాడు గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ ఉప సర్పంచ్ నన్నపోయిన ఉపేందర్ పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్ వాంకుడోత్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మేకల రాయమల్లు 4వ వర్ధంతి సందర్భంగా నివాళులు: సిఐటియు.

కొత్తగూడెం నవంబర్ 19 మీ వార్త ఆర్ సి: అమరజీవి కామ్రేడ్ మేకల రాయమల్లు 4వ వర్ధంతి సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొన్న పి. రాజారావు ఫొటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొత్తగూడెం మంచి కంటి భవనం లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ – ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా సిపిఎం పార్టీ, సిఐటియు నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు, జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి పాల్గొని నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులర్పించారు. కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజారావు మాట్లాడుతూ సిఐటియు యూనియన్ బలోపెతనం చేయుటకు తన వంతు కృషి, ఆయన జీవనశైలి, పార్టీ నియమావళి పాటించుట లో నిబద్ధతను కొనియాడారు. కామ్రేడ్ రాయమల్లు 1953 మార్చి 21న జన్మించారని. తన 20 వ ఏట 1973 అక్టోబర్ 10 సింగరేణి కాలరీస్ ఉద్యోగంలో చేరి , అప్పటినుండి 2013 మార్చి 31 వరకు సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ లో మౌల్డర్ గా రిటైర్ అయ్యారని తెలిపారు. 1975 నుండి 77 వరకు ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో అప్పటి నాయకులకు అవసరమైన విధంగా సహకరించి. అలాగే ఎమర్జెన్సీ కాలంలో చ్చ్ పేరుతో కార్మికుల నుండి బలవంతంగా రాబట్టిన పైకాన్ని తిరిగి ఇవ్వాలని పోరాటం చేయడమే కాకుండా, ఎమర్జెన్సీ అనంతరం జనతా ప్రభుత్వ హయాంలో పెద్ద ఉద్యమం జరిగిన దానిలో అందులో కామ్రేడ్ రాయమల్లు చురుకైన పాత్ర నిర్వహించారని కొనియాడారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆవిరభవించిన





రోజులలో, కొత్తగా ఏర్పడిన యూనియన్ నిర్మాణం జరిగేందుకు కొత్తగూడెం ప్రాంతంలో విశేష కృషి చేశారని అన్నారు. సింగరేణిలో కొత్తగా ఏర్పడిన హేమచంద్రపురం మైన్ లో సీఐటీయూను ఒక బలమైన సంఘంగా రూపొందించడంలో కీలకమైన పాత్రను పోషించారని అన్నారు. ఆ మైన్ కు రెగ్యులర్గా వెళ్లి, కార్యకర్తలకు అందుబాటులో ఉండి, కార్మికుల సమస్యలపై ఫిట్ మీటింగులు జరిపేవారని తెలిపారు. అలాగే అవసరాన్ని బట్టి కొత్తగూడెం ఏరియాలోని 9 ఇంక్లైన్, 7 షాఫ్ట్, 5 షాఫ్ట్ వంటి మైన్స్ వద్దకు కూడా వెళ్లి కార్మికుల సమస్యలు తెలుసుకునే వారని అన్నారు . సెంట్ర ల్ వర్క్ షాప్ లో మౌల్డర్ గా తన ఉద్యోగం చేస్తూనే, కార్మికులను కార్యకర్తలుగా, నాయకులుగా మౌల్డింగ్ చేసేవారని గుర్తు చేశారు. తాను 2013లో రిటైర్ అయ్యేనాటికి, తన శ్రీమతి అప్పలమ్మ తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఉన్నా తన కుటుంబ భాధ్యతలు నిర్వహిస్తూ, తాను రిటైర్ అయిన తర్వాత, తన శ్రీమతి జీవించి ఉన్నంతకాలం దాదాపు పూర్తి సమయం ఆమె సపర్యల కోసం కేటాయించారు. తన శ్రీమతి మరణానంతరం, తిరిగి పార్టీలో యూనియన్ లో, చురుకైన పాత్ర నిర్వహించారు. తన ఉద్యోగ బాధ్యతను, ఉద్యమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. రాయమల్లు గారి సోదరుడు రిటైర్ జనరల్ మేనేజర్ మేకల కనకయ్య మాట్లాడుతూ తన ముగ్గురు కూతుర్లను మంచి పౌరులుగా తయారయ్యేందుకు తన వంతు కృషి చేసి తీర్చిదిద్దారని తెలిపారు. పెద్ద కూతురు అరుణను అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.వెంకట్ తో వివాహం జరిపించారు. మిగతా ఇద్దరు అల్లుళ్ళు కూడా లెక్చరర్ గా, టీచర్ గా బావి భారత పౌరులను తయారు చేసే పనిలో ఉండే విధంగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వి. రావు, కొత్తగూడెం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, లక్ష్మి, సూరం ఐలయ్య కొత్తపల్లి రమేష్ బాబు గడల నరసింహారావు నిమ్మగడ్డ లక్ష్మణరావు కూరపాటి సమయ్య, ఎల్గొండ శ్రీరామమూర్తి , ఎలగొండ రఘు, పివి లక్ష్మినారాయణ కుటుంబ సభ్యులు తుంగ కనకయ్య, బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొని సంతాపం తెలిపి నివాళు లర్పించారు.

చుక్కా రామయ్య శతాబ్దపు విద్యా ప్రస్థానానికి నిలువెత్తు స్ఫూర్తి.

కొత్తగూడెం నవంబర్ 19 మీ వార్త ఆర్ సి: సామాజిక ఉద్యమకారుడిగా, ఉపాధ్యాయుడిగా, విద్యావేత్తగా ఆయన జీవితం భావితరాలకు మార్గదర్శకం ఒక వ్యక్తి తన జీవితకాలంలో వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం గొప్ప విషయం. కానీ ఒక వ్యక్తి తన జీవితాన్ని విద్యకు, సామాజిక సమానత్వానికి, పేద విద్యార్థుల అభ్యున్నతికి అంకితం చేసి, ఒక ప్రాంత విద్యా చరిత్రలోనే చెరగని ముద్ర వేయడం అసాధారణం. అలాంటి అరుదైన వ్యక్తిత్వమే ప్రముఖ విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు చుక్కా రామయ్య. వందేళ్ల జీవిత ప్రస్థానాన్ని పరిశీలిస్తే ఆయన కేవలం ఒక ఉపాధ్యాయుడు మాత్రమే కాదు, విద్యను సామాజిక మార్పుకు సాధనంగా మలిచిన దార్శనికుడు అని అర్థమవుతుంది. బాల్యం కష్టాల మధ్య విద్యాభ్యాసం 1925 నవంబర్ 20న అప్పటి వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో నరసమ్మ, అనంత రామయ్య దంపతులకు చుక్కా రామయ్య జన్మించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన బాల్యం అనేక కష్టాలతో సాగింది. తండ్రి మరణించే నాటికి ఆయన వయస్సు కేవలం పద్నాలుగేళ్లు. కుటుంబ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ చదువుపై ఆసక్తిని మాత్రం వదులుకోలేదు. సొంత గ్రామంలో మూడో తరగతి వరకు చదువుకున్న ఆయన, తల్లి ప్రోత్సాహంతో ఉన్నత విద్యను కొనసాగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ, ఎం.ఎస్సీ విద్యను పూర్తిచేశారు. బాల్యంలో ఎదుర్కొన్న ఆర్థిక, సామాజిక ఇబ్బందులే భవిష్యత్తులో పేద విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకునేలా చేశాయి. ఉద్యమ ప్రస్థానం సామాజిక సమానత్వం కోసం పోరాటం చుక్కా రామయ్య జీవితం తరగతి గదికే పరిమితం కాలేదు. చిన్నతనం నుంచే సమాజంలో నెలకొన్న అసమానతలు, అంటరానితనం, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ ఆయనను కలచివేశాయి. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, దళితులు ఎదుర్కొంటున్న వివక్షకు వ్యతిరేకంగా నిలబడ్డారు.మహాత్మా గాంధీ ప్రభావంతో అంటరానితన నిర్మూలన ఉద్యమంలో పాల్గొన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచినందుకు తన సొంత సామాజిక వర్గం నుంచి కూడా వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో చురుకుగా పాల్గొని జైలు జీవితాన్ని కూడా అనుభవించారు.ఈ అనుభవాలు ఆయనలో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, సమానత్వం పట్ల మరింత నిబద్ధతను పెంచాయి. ఆయన దృష్టిలో విద్య అంటే కేవలం ఉద్యోగం సంపాదించే మార్గం కాదు; మనిషినిచైతన్యవంతుడిగా, సమాజాన్ని బాధ్యతగా మార్చే శక్తి.ఉపాధ్యాయ వృత్తి జీవితాంతం కొనసాగిన జ్ఞానయజ్ఞం ఉన్నత విద్యను పూర్తిచేసిన అనంతరం జనగామలో ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ విద్యార్థులకు గణితశాస్త్రాన్ని బోధించారు. ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగ జీవితంలో ఉపాధ్యాయ సంఘాలకార్యకలాపాల్లోనూ చురుకుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యావ్యవస్థలో రావాల్సిన మార్పులపై నిరంతరం తన అభిప్రాయాలనువెల్లడించారు. 1983లోనాగార్జునసాగర్లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్గా పదవీ విరమణ చేశారు. సాధారణంగా పదవీ విరమణ అంటే ఉద్యోగ బాధ్యతల నుంచి విశ్రాంతి తీసుకోవడం. కానీ రామయ్య జీవితంలో అది మరో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఉద్యోగం ముగిసినా బోధనపై ఉన్న మక్కువ మాత్రం ముగియలేదు.ఐఐటీ రామయ్య -- పేద విద్యార్థుల కలలకు రెక్కలు పదవీ విరమణ అనంతరం హైదరాబాద్లోని నల్లకుంటలో ఐఐటీ స్టడీ సర్కిల్ను ప్రారంభించారు. కొద్దిమంది విద్యార్థులకు గణితంలో శిక్షణఅందించడంతోప్రారంభమైన ఈ ప్రయాణం, క్రమంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన విద్యా ఉద్యమంగా ఎదిగింది. ఐఐటీ ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావాలంటే ఖరీదైన శిక్షణా సంస్థల్లోనే చదవాలనే భావన ఉన్న కాలంలో, ప్రతిభ ఉన్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు కూడా ఐఐటీల్లో ప్రవేశం సాధ్యమని నిరూపించారు. క్లిష్టమైన గణితసమస్యలను సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడం ఆయన ప్రత్యేకత. విద్యార్థుల్లో కేవలం సమస్యలను పరిష్కరించే నైపుణ్యమే కాకుండా, స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించారు. ఆయన శిక్షణలో అనేకమంది విద్యార్థులు దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ప్రవేశాలు సాధించారు. ఐఐటీ విద్యను కొద్దిమందికి మాత్రమే అందుబాటులో ఉండే అవకాశంగా కాకుండా, ప్రతిభ ఆధారంగా ప్రతి విద్యార్థికి అందాల్సిన హక్కుగా ఆయన భావించారు. అందుకే ఆయనకు 'ఐఐటీ రామయ్య' అనే పేరు స్థిరపడింది. తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలుతెలంగాణ ప్రాంతంలో విద్యా అవకాశాలు విస్తరించాలనే లక్ష్యంతో చుక్కా రామయ్య నిరంతరం కృషి చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యను అభ్యసించాలనే ఆశయంతో పనిచేశారు. సామాజిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు శిక్షణ అందించడం ఆయన సేవాభావానికి నిదర్శనం. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు కృషి చేశారు.తెలంగాణ ప్రాంతంలో ఐఐటీ ఏర్పాటు కావాలనే ఆకాంక్షను బలంగా వినిపించారు. బాసరలో ఐఐటీ ఏర్పాటు చేయాలనే డిమాండ్తోఉద్యమించారు. బాసరలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సంబంధించిన విద్యా విస్తరణ ఉద్యమాల్లో ఆయన కృషి ఒక ముఖ్యమైన ప్రేరణగా నిలిచింది. 2007లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై 2013 వరకు పనిచేశారు. శాసనమండలి లోనూ విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. రచయితగా, విద్యా దార్శనికుడిగాచుక్కా రామయ్య కేవలం బోధకుడు మాత్రమే కాదు, విద్యారంగంపై లోతైన అవగాహన కలిగిన రచయిత కూడా. విద్య, బోధనా పద్ధతులు, విద్యార్థుల మానసిక వికాసం, ప్రాథమిక విద్య, ప్రపంచ విద్యావ్యవస్థలపై అనేక రచనలు చేశారు. 'ప్రాథమికం', 'మొదటి పాఠం', 'మన చదువులు', 'చదువుల తోవ', 'లెక్కలతో నా ప్రయోగాలు' వంటి రచనల ద్వారా విద్యావ్యవస్థలోని అనేక అంశాలను విశ్లేషించారు. ఉపాధ్యాయుడు పాఠ్యాంశాలను బోధించేవాడిగానే కాకుండా, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే మార్గదర్శిగా ఉండాలని ఆయనభావించారు.ప్రవృత్తి, వ్యక్తిత్వం -- నిరంతర అధ్యయనం, నిరంతర బోధనచుక్కా రామయ్య వ్యక్తిత్వంలో క్రమశిక్షణ, నిరాడంబరత,అధ్యయనశీలత, సామాజిక బాధ్యత ప్రధాన లక్షణాలు. వయస్సు పెరిగినా కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి తగ్గలేదు. విద్యార్థులతో మమేకమవుతూ, ఉపాధ్యాయులతో చర్చిస్తూ, విద్యారంగంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేస్తూ తన అనుభవాలను సమాజంతో పంచుకున్నారు. పదవులు, పురస్కారాలు, గుర్తింపుల కంటే విద్యార్థుల విజయాన్నే గొప్ప బహుమతిగా భావించిన వ్యక్తి ఆయన.



భావితరాలకు ఆయన జీవితం ఒక పాఠం నేటి సమాజంలో విద్య వ్యాపార ధోరణులకు లోనవుతున్న నేపథ్యంలో చుక్కా రామయ్య జీవితం మనకు అనేక పాఠాలను నేర్పుతుంది. విద్యను సేవగా చూడాలి, ప్రతిభను ప్రోత్సహించాలి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి అనే సందేశాన్ని ఆయనజీవితంఅందిస్తుంది.ముఖ్యంగానేటిఉపాధ్యాయులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ఉపాధ్యాయుడి బాధ్యత కేవలం సిలబస్ పూర్తిచేయడం, పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం మాత్రమే కాదు. వారిలో ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనను, సామాజిక బాధ్యతను పెంపొందించడం కూడా ఉపాధ్యాయుడి విధి. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రపంచ స్థాయి ప్రతిభావంతులు జూతయారవుతారని చుక్కా రామయ్య నిరూపించారు.
వందేళ్ల జీవిత ప్రస్థానంలో ఆయన సాగించిన పోరాటం, విద్యా సేవలు, సామాజిక చైతన్యం, పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం చేసిన కృషి తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోతాయి.చుక్కా రామయ్య ఒక వ్యక్తి కాదు, ఒక విద్యా ఉద్యమం. ఆయనఒకఉపాధ్యాయుడు మాత్రమే కాదు, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మార్గదర్శి. ఆయన జీవితం మనకు అందించే సందేశం ఒక్కటే -- విద్య కొందరి సొత్తు కాకూడదు, ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదు. సమాజంలోని ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆయన ఆశయాలను కొనసాగించడం, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, శాస్త్రీయ దృక్పథాన్నిపెంపొందించడం మనందరి బాధ్యత.చుక్కా రామయ్య వంటి మహోన్నత విద్యావేత్తల జీవితం తరతరాలకు స్ఫూర్తినిస్తూ ఉండాలి. వ్యాసకర్త లింగంపల్లి దయానంద్ సామాజిక కార్యకర్త.

హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్వ్హ్ దర్గాహ్ షరీఫ్.

– 24వ ఉర్సు మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం.

ఇల్లందు నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి:



ఇల్లందు సత్యనారాయణపురం లో కొలువైఉన్న హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్వ్హ్ దర్గాహ్ షరీఫ్ నందు జరగనున్న 24వ ఉరుసు మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని. రేపు శుక్రవారం (నవంబర్ 20) న ఉదయం 11 గంటలకు ఇల్లందు గౌరవ శాసనసభ్యులు కోరం కనకయ్య గారి చేతుల మీదుగా దర్గాలో పోస్టర్ ఆవిష్కరన కార్యక్రమం కలదు ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర మున్సిపల్ కమిషనర్ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్న ఈ కార్యక్రమానికి. ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరూ విచ్చేయాలని దర్గా కమిటీ వారు ప్రత్యేకంగా పేరు పేరున ప్రత్యేకశీగా ఆహ్వానించారు.

ప్రభుత్వ వొకేషనల్ జూనియర్,కళాశాలలో నశాముక్త్ భారత్ కార్యక్రమం.

కొత్తగూడెం నవంబర్ 19 మీ వార్త ఆర్ సి:



హైదరాబాద్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం హైదరాబాద్, అక్టోబర్ లో గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ప్రియాంక అలా సూచనల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ అచంట వెంకటేశ్వరరావు (ఏ.వీ. రావు) ఆధ్వర్యంలో నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 28, 2026న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి దుష్ప్రభావాలు, వ్యసనాలకు దూరంగా ఉండాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులతో పాటు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా ట్రెజరర్ కోటి ధర్మతేజ, మేనేజింగ్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రమేష్ కొడిచర్ల, రవికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించడం జరిగింది. నినాదం నశాముక్త్ భారత్ వ్యసనాలకు దూరంగా, ఆరోగ్యానికి దగ్గరగా..

చిన్నమిడిసిలేరులో పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ.

– అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేరవేయడమే లక్ష్యం.

చర్ల నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చిన్నమిడిసిలేరు: గ్రామంలోని అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ పత్రాలను గురువారం చిన్నమిడిసిలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల సీత, ఉపసర్పంచ్ పోడియం వీరన్న ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల సీత మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెన్షన్లు వృద్ధులకు, దివ్యాంగులకు, ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు.



ఉపసర్పంచ్ పోడియం వీరన్న మాట్లాడుతూ పెన్షన్ మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. నాగేంద్రబాబు, గ్రామ వార్డు సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రామవరం లో ఘనంగా వనమా రాఘవన్న జన్మదిన వేడుకలు.



కొత్తగూడెం నవంబరు 19 మీ వార్త ఆర్ సి: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం వద్ద వనమా రాఘవ అభిమానుల ఆధ్వర్యంలో వనమా రాఘవేందర్ జన్మదిన వేడుకలు, బాణా సంచాలు కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టి, జై రాఘవ జై జై రాఘవ,, జై వనమా జై జై వనమా,,,వనమా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ,, నినాదాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు..
ఈ యొక్క కార్యక్రమంలో ఎండి గౌస్ , గణేష్ టెంపుల్ డైరెక్టర్ మాజీ.పోచశే పల్లి సురేందర్ , ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తమ్మిశెట్టి అశోక్, అవునూరి చందర్ , కొయ్యడ శీను, రెడ్డి బ్రదర్స్, రమేష్, సిరాజ్, మధు, కాంతారావు, ఇమ్రాన్, రాజశేఖర్, చిరంజీవి, రామచంద్ర రావు, కత్తి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు అందజేత అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు గ్రామ సర్పంచ్ కే లోతు మంగ బన్సీ.



కారేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని గేటు రేలకాలపల్లి గ్రామ సర్పంచ్ కే లోతు మంగ బన్సీ అన్నారు. మండల పరిధిలోని గేట్ రేలా కాయలపల్లి పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి శివ మాధవ్ పర్యవేక్షణలో గురువారం 12 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ లో మొదటి విడతగా 22 మందికి ఇల్లు మంజూరు చేయగా 15 మా ఇల్లు నిర్మాణాలు పూర్తయ్యాయని మిగతావి పూర్తి కావస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా మంజూరైన లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తానన్నారు. అదేవిధంగా పంచాయితీలో 12 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయం పాఠశాలలో నడుస్తుందని నూతన కార్యాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ సక్రు నాయక్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి పై దాడిపట్ల కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన.



కారేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: ఏనుకూరు మండలం రాఘవపురం గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు పై దాడిని ఖండిస్తూ గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులపై ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్యదర్శులు సంయుక్తంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు గుగులోతు నెహ్రూగుగులోత్ నెహ్రూ, మునగ ఆశోక్ కుమార్, మూడ్ హరి, కొండపల్లి అనిల్ కుమార్, దారావత్ చరణ్, ఎన్ నర్సింహారావు, వి. రవి కుమార్, యు.మహేష్, సిహెచ్ కోటేశ్వరావు, జె.రమేష్, పెండ్ర అనీల్ కుమార్, బి.సంజీవరావు, జి లోకేశ్వరి, బి ఉష, డి.రఘు, విజయ్, సురేష్, నవీన్. తదితరులు పాల్గొన్నారు.

మాదారం పాఠశాల విద్యార్థులకు ప్లేటు గ్లాసులు వితరణ.



కారేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: సింగరేణి మండలం మాధరం గ్రామ పంచాయతీకి చెందిన ప్రాథమిక పాఠశాలకు సుమారు 60 మంది విద్యార్థులకు నాణ్యమైన ప్లేటు గ్లాసులను కాంగ్రెస్ నేత నరేష్ కుమార్ చిన్ననాటి స్నేహితుడు భూక్య రాజేష్ సంగీత దంపతులు గురువారం అందజేశారు మాధరం గ్రామంలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన రాజేష్ సింగరేణి కాలరీస్ లో ఉద్యోగం చేస్తున్నారు తను చదువుకున్న బడికి చిన్న కానుకగా పిల్లలందరికీ ప్లేటు గ్లాసులు స్థానిక సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ గ చేతుల మీద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు వితరణగా అందజేసిన రాజేష్ సంగీత దంపతులకు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. ఇటీవల ఎంపీ నిధులతో 10 లక్షల రూపాయల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చాగంటి నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ విజయ్, గూగులోతు దేవుల అచ్చి, వార్డ్ మెంబర్ నర్సింగ్, గూగులోతు వెంకట సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలి

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని గిరిజన సంక్షేమ శాఖ అకాడమిక్ మానిటరింగ్ మొబిలైజింగ్ ఆఫీసర్ (ంఅఓ) పి. ఉద్ధవ్ సూచించారు. గురువారం దంతన్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పలు గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని భీమ్‌జీగూడ, బుగ్గగూడ, చింతనమాదర, మర్కగూడ, నాగుగూడ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

మా భూమి మాకు ఇవ్వండి..

జర్నలిస్టుల హక్కులను కాపాడండి.

- ఖమ్మంలో జర్నలిస్టుల భారీ నిరసన.అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బైఠాయింపు.
- ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వరాఎ?
- ప్రభుత్వాన్ని నిలదీసిన టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి.



ఖమ్మం నవంబర్ 19 మీ వార్త బ్యూరో: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే డిమాండ్‌తో ఖమ్మం నగరంలో జర్నలిస్టుల నిరసన గళం మార్మోగింది. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదంతో ఖమ్మం జర్నలిస్టుల కోసం కేటాయించిన 23.2 ఎకరాల భూమిని వెంటనే అర్హులైన జర్నలిస్టులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ ఆందోళన చేపట్టారు.

తొలుత ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి జర్నలిస్టులు బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం జడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. “మా భూమి మాకు ఇవ్వండి.. జర్నలిస్టులకు న్యాయం చేయండి” అంటూ తమ నిరసనను బలంగా వినిపించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని, ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల న్యాయమైన హక్కులను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదంతో ఖమ్మం జర్నలిస్టులకు 23.2 ఎకరాల భూమిని కేటాయిస్తూ 147 జీవో విడుదల చేసిందని గుర్తుచేశారు. ఆ భూమిని ప్లాట్లుగా విభజించి అర్హులైన జర్నలిస్టులకు పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు బదలాయింపు ప్రక్రియ పూర్తి చేయకపోవడం విచారకరమన్నారు.

తోటి మెకానిక్ కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటిన త్రీ టౌన్ మెకానిక్ సోదరులు.

- తోట జగదీష్ దశదిన కర్మల సందర్భంగా రూ.20,111 ఆర్థిక సహాయం అందజేత.
- ఆపదలో ఉన్న ప్రతి మెకానిక్‌కు అండగా ఉంటామని భరోసా.





ఖమ్మం నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: ఖమ్మంలోని వృత్తి సోదరుడి కుటుంబం విషాదంలో ఉన్న వేళ అండగా నిలిచి మానవత్వం, సోదరభావం చాటుకున్నారు త్రీ టౌన్ మెకానిక్ సోదరులు. బైక్ మెకానిక్ తోట జగదీష్ దశదిన కర్మల సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.20,111 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తోటి మెకానిక్ కుటుంబానికి కష్టకాలంలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా తమ మధ్య ఉన్న వృత్తి బంధం, ఆత్మీయతను చాటుకున్నారు. మెకానిక్ సోదరుల ఐక్యత, సేవా భావం, మానవత్వంతో కూడిన ఈ సహాయ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా మెకానిక్ సోదరులు మాట్లాడుతూ.. తమలో ఎవరైనా ఆపదలో ఉన్నా, కుటుంబంలో కష్టాలు ఎదురైనా అందరం ఐక్యంగా నిలబడి ఆదుకుంటామని, ఏ మెకానిక్ సోదరుడిని కష్టకాలంలో ఒంటరిగా వదిలిపెట్టబోమని భరోసా ఇచ్చారు. వృత్తి పరంగా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల్లా ఒకరికొకరు అండగా నిలవడమే తమ సంఘీభావమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెకానిక్ హమీద్ భాయ్, వీరేష్, ఎర్రోజు నరేష్, పి. నరసింహారావు, తూము సత్యం, వేల్పుల మహేష్, నూక కరుణాకర్, ఎస్.కె. మీరా, ఎం. రామాచారి, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల కోసం నిర్మించిన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె.

అశ్వారావుపేట నవంబర్ 19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



అశ్వారావుపేట మండలంలో డ్వాక్రా మహిళలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు కొత్త భవనాలు అందుబాటులోకి వచ్చాయి. ఆసుపాక, నారాయణపురం, బచ్చువారిగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో ఐదు చోట్ల నిర్మించిన మహిళా సమైక్య భవనాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించి మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో డ్వాక్రా మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి సరైన స్థలం లేక ఇబ్బందులు పడేవారని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నిర్మించిన ఈ భవనాలు మహిళా సంఘాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలు ఈ భవనాల్లో సమావేశాలు నిర్వహించుకోవడంతో డ్వాక్రా గ్రూపులకు సంబందించిన ముఖ్య విషయాలను చర్చించుకోవచ్చని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామాల్లో మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

విద్యార్థుల హాజరు శాతం అధికంగా ఉండాలి: ఎంఈఓ జయరాజ్.



కారేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తల్లిదండ్రులు చూడాలని మండల విద్యాశాఖ అధికారి జయరాజు అన్నారు. సింగరేణి మండలం మోకాళ్ళ రామయ్య గుంపు ప్రాథమిక పాఠశాల లో సింగరేణి మండల విద్యాశాఖ అధికారి జయరాజు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించడంతోపాటు. విద్యార్థి యొక్క ప్రగతి బాగుంది అని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు దుస్తులు అందజేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సులభమైన రీతిలో బోధించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సి ఎల్ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్, సహా ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్. తదితరులు పాల్గొన్నారు.

రామవరం లో ఘనంగా వనమా రాఘవన్న జన్మదిన వేడుకలు.



కొత్తగూడెం నవంబరు 19 మీ వార్త ఆర్ సి: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం వద్ద వనమా రాఘవ అభిమానుల ఆధ్వర్యంలో వనమా రాఘవేందర్ జన్మదిన వేడుకలు, బాణా సంచాలు కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టి, జై రాఘవ జై జై రాఘవ, జై వనమా జై జై వనమా,,,వనమా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ, నినాదాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎండి గౌస్, గణేష్ టెంపుల్ డైరెక్టర్ మాజీ.పోచశే పల్లి సురేందర్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తమ్మిశెట్టి అశోక్, అవునూరి చందర్, కొయ్యడ శీను, రెడ్డి బ్రదర్స్, రమేష్, సిరాజ్, మధు, కాంతారావు, ఇమ్రాన్, రాజశేఖర్, చిరంజీవి, రామచంద్ర రావు, కత్తి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డు కౌన్సిలర్ అత్తగారు జి. వజ్రమ్మ మృతికి నాయకుల సంతాపం

- పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

ఇల్లందు, నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి



ఇల్లందు మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ జి. పద్మ సదానందం అత్తగారు జి. వజ్రమ్మ గురువారం ఉదయం 11.30 గంటలకు మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మరణ వార్త తెలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, సైదా మియా, శనిగారపు శృతి వెంటనే వారి నివాసానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. అనంతరం వజ్రమ్మ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ప్రార్థించారు.

ఆశ్రయ ఆకృతి విద్యార్థులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం

కొత్తగూడెం నవంబర్ 19 మీ వార్త ఆర్ సి హైదరాబాద్, నవంబర్ 19:



ఈరోజు (గురువారం) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ ఆర్ సి ఎస్ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ శ్రీ అచంట వెంకటేశ్వర రావు ఏవి రావు ఆధ్వర్యంలో, శ్రీనగర్ కాలనీలోని ఆశ్రయ ఆకృతి (ఆశ్రయ్ అకృతి ఆశ్రమంలో 260 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ శ్రీ అచంట వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... “ఇలాంటి బధిర బాలబాలికలకు అండగా నిలవడానికి సమాజంలో ఉన్న వారందరూ ముందుకు వచ్చి, తమ వంతు బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలి” అని పిలుపునిచ్చారు.

పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ కోశాధికారి శ్రీ కోటి ధర్మతేజ , శ్రీ రిషికేశ్ , మేనేజింగ్ కమిటీ ఎం సి సభ్యులు శ్రీ కోడిచెర్ల రమేష్ , శ్రీ అయూబ్ ఖాన్ మరియు ఇతరులు పాల్గొని విద్యార్థులకు భోజనం వడ్డించారు.

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన.

- మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్, లోడిగ వెంకన్న యాదవ్, దుబాకుల శ్రీనివాస్ యాదవ్.

కామేపల్లి నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి: ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరుగుతుందని, రాజకీయాలు, వర్గాలకతీతంగా యాదవులంతా ఐక్యంగా పాల్గొనాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల రాష్ట్ర కార్యదర్శి చంద్రకాని రమణ యాదవ్, జిల్లా ఓబీసీ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.గురువారం కార్తీక యాదవ వనసమారాధన సన్నాక సమావేశం ఖమ్మం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.
సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 100 సంవత్సరాలకు పైగా ఘన చరిత్ర కలిగిన అఖిల భారత



యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవుల అభివృద్ధి కొరకు ఐక్యత కొరకు అఖిల భారత యాదవ మహాసభ కృషి చేస్తుందని, ఆ జెండా క్రిందనే ఉత్తర భారతదేశంలో 20 శాతం ఉన్న మన యాదవులు మిగతా కులాల వారిని వర్గాల వారిని కలుపుకొని నేడు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నదని,ఆ జెండా క్రిందనే కార్తీక వన యాదవ సమారాధన కార్యక్రమం యాదవులంతా ఐక్యంగా జరుపుకుంటే మనందరకు మంచి గౌరవం లభిస్తుందని, అవసరమైతే ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను సైతం ఆహ్వానించుదామని, యాదవ మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు ను కూడా ఆహ్వానించడం జరుగుతుందని, ఇందులో ఎవరికీ ఎలాంటి భేషజాలు లేవని, అందరూ కలిసి ఒక ఉద్యమంగా ఉంటే మన సత్తా చూపించవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లిక్కి కృష్ణారావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దుబాకుల వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, మల్లె పోయిన శ్రీనివాస్, మారుతీ ఎట్టయ్య, జోన బోయిన పాపయ్య, కనక బండి విజయలక్ష్మి, ఉమా యాదవ్, పొదిల భూపతి, బొల్లి కొమరయ్య, కన్నెబోయిన రవి బండారు ప్రభాకర్, మల్లేశం తోడేటి, లింగరాజు, నరసింహారావు కోటయ్య,మురళి, నడికొప్పుల గోపరాజు, తుప్పాతి రవి, మెండే వెంకటేష్ బరిగెల రామ్మూర్తి, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె....అర్హులకు సంక్షేమ పథకాల అందజేత

అశ్వరావుపేట నవంబర్ 19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ నూతన విగ్రహాల ఆవిష్కరణ, 76 మంది లబ్ధిదారులకు రూ.57.71 లక్షలకు పైగా ఆర్థిక సాయం అందజేత
అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా రింగ్ రోడ్డు సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. పట్టణంలో పెరుగుతున్న రాకపోకలకు అనుగుణంగా రహదారుల విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలుగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
అనంతరం అదే సెంటర్‌లో భారత మాజీ ప్రధానులు రాజీవ్ గాంధీ , ఇందిరా గాంధీ ల నూతన విగ్రహాలను ఆవిష్కరించారు .దేశ అభివృద్ధికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



తదుపరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ సంక్షేమ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 31 మంది లబ్ధిదారులకు రూ.9,66,400 విలువైన చెక్కులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా 48 మంది లబ్ధిదారులకు రూ.48,05,568 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.
మొత్తం 76 మంది లబ్ధిదారులకు రూ.57,71,968



ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సామాన్య కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తుండగా ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్కే పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూదనపు కోటయ్య

కామేపల్లి, నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి :



తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవా లని కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూదనపు కోటయ్య గురువారం కోరారు.ఈనెల 20 నుండి 25 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (5 లక్షల ఇన్సూరెన్స్)నమోదు కార్యక్రమం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున అమూల్యమైన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మేరకు గ్రామం లో పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం కూడా నిర్వహించారు.ఇందిరమ్మ కుటుంబ బీమా కొరకు ప్రజలు రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు,ఆధార్ కార్డు కి లింక్ ఐ ఉన్న మొబైల్ ను తీసుకొని గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఇన్సూరెన్స్ చేయించుకోవా లని కోటయ్య కోరారు.

వనభోజనాలకు మాజీ మంత్రి వెల్లంపల్లిని ఆహ్వానించిన తెలంగాణ శ్రీ వాసవి ఆర్య వైశ్య ఐక్యవేదిక

శేరిలింగంపల్లి:నవంబర్19:(స్వచ్ఛ తెలంగాణ): తెలంగాణ శ్రీ వాసవి ఆర్య వైశ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో 29 నవంబర్ 2026న నిర్వహించబడే కార్తీక మాస వనభోజనాలకి మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావుగుప్తని, జగ్గయ్యపేట శాసనసభ సభ్యులుశ్రీరాం తాతయ్యని, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వసుమర్తి చందర్ రావు గుప్తని మరియు ఖమ్మం జిల్లా సభ్యులను తెలంగాణ శ్రీ వాసవి ఆర్య వైశ్య ఐక్యవేదిక కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీ వాసవి ఆర్య వైశ్య ఐక్యవేదిక అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాసరావు గుప్త,ప్రధాన కార్యదర్శి ఉడత ప్రవీణ్ గుప్త,గౌరవ సలహాదారులు గంప సత్యనారాయణ గుప్త,రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ శివకాంత్ గుప్త,రాష్ట్ర యూత్ సెక్రెటరీ పసుమర్తి శ్రీకాంత్ గుప్త,రాష్ట్ర సాంస్కృతిక కార్యక్రమం అధ్యక్షులు కొత్త రాజలింగం గుప్తా,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లింగమల్లు సుమలత గుప్త, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పసుమర్తి కుసుమ పావని గుప్త,మరియు శేరిలింగంపల్లి కమిటీ సభ్యులు నారాయణ ప్రియాంక తదితరులు పాల్గొనడం జరిగింది.



పాత లింగాలలో ఘనంగా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు

కామేపల్లి, నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి :

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.గోపాల్ రెడ్డి కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్ రెడ్డి పార్టీకి,ప్రజలకు, రైతులకు చేసిన సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు.గోపాల్ రెడ్డి కార్యకర్తలను కాపాడుకుంటూ వారికి అందుబాటులో ఉండి ఏన్ని ఆటంకాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీ మారని మా మంచి నాయకుడు అన్నారు. పదవులు ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న నాయకుడు గోపాల్ రెడ్డి అని స్పష్టం చేశారు. ఘనంగా నిర్వహించిన ఈ





జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ లు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,సర్పంచ్ కిన్నెర సుజాత,కిన్నెర నాగయ్య, ఉప సర్పంచ్ రాము, చామంతుల విశ్వనాథం,
గుడిమెట్ల శేఖర్,యువజన నాయకులు గోపి,వినోద్, చందు,పాపయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లగూడెం మార్తా హోమ్ లో అనాధలకు పండ్లు,బ్రెడ్ లు పంపిణీ

కామేపల్లి, నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామం లోని మార్తా హోమ్ లో అనాధలకు గురువారం పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు.భారత మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి,ఉక్కు మహిళ అయిన ఇందిరా గాంధీ జయంతి,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా
వాటిని వారు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ బిఎల్ఓ మెంబర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు, బీసీ సెల్ మండల నాయకులు సింగం వెంకన్న, స్థానిక గ్రామీణ వైద్యులు దార సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

లింగాలపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

దమ్మపేట నవంబర్ 19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:



దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాప రాఘవయ్య గుండెపోటుతో అకాల మరణం చెందగా వారి పార్థివ దేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి ఘన నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

శాంతినగర్ శతాబ్ది ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ కు ఘన ఆహ్వానం.



ఖమ్మం,నవంబర్ 19,మీ వార్త ప్రతినిధి.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతినగర్ శతాబ్ది ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ దివాకర టి.యస్ ని పాఠశాల తరపున ఘనంగా ఆహ్వానించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపాబాలానందం కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, ఈ నెల 29-11-2026న జరగనున్న శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొప్పు నరేశ్ కుమార్ , శ్రీ నాగభూషణం, శ్రీగాధ శ్రీనివాస్, ఉపాధ్యాయులు టి. రాము, కె. నరసింహారావు, పాల్గొన్నారు.శతాబ్ది ఉత్సవాల ఏర్పాట్లు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురించి కలెక్టర్ కి వివరించగా, ఆయన సంతోషం వ్యక్తం చేశారు శతాబ్ది ఉత్సవాలు ది. 29-11-2026న ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరుగుతాయి. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

రూ.5 లక్షలతో పండితాపురం లో అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు

- నాణ్యమైన విద్యుత్ సరఫరా కు దోహదం

- ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేసిన ట్రాన్స్ కో అధికారులు

- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు

కామేపల్లి, నవంబర్ 19 మీ వార్త ప్రతినిధి :



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలో రూ.5 లక్షల విలువ కలిగిన రెండు అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ట్రాన్స్ కో డిఈ ఎన్.రామారావు, కొత్త లింగాల ఏఈ ఎన్. శ్రీనివాసులు గురువారం తెలిపారు.విద్యుత్ వినియోగదారులకు, వ్యాపారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు,ఎల్



నినో ప్రభావం దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా
పండితాపురం పశువుల సంత సమీపంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున రావు ఇంటి వద్ద, కొమ్మినేపల్లి కొత్త ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు రెండు అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం పట్ల సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు,
వార్డు మెంబర్ ధనియాకుల మాధవరావు,విద్యుత్ వినియోగదారులు, వ్యాపారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ విషయమై ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు ట్రాన్స్ కో డిఈ, ఏ ఈ, సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బిజినెస్

స్టాక్ మార్కెట్లలో బుల్ రన్..
83,000 దాటిన సెన్సెక్స్, నిఫ్టీ జోరు!

సెన్సెక్స్ 989 పాయింట్లు పెరిగి 83,021 వద్ద ముగింపు
286 పాయింట్ల లాభంతో 25,514కు చేరిన నిఫ్టీ
ఆటో రంగం జోరు.. 4 శాతానికి పైగా పెరిగిన నిఫ్టీ ఆటో సూచీ
సరికొత్త ఆల్‌టైమ్ హై 63,053.25ను తాకిన నిఫ్టీ బ్యాంక్
విదేశీ పెట్టుబడులు, ముడిచమురు ధరల తగ్గింపు మార్కెట్లకు ఊతం



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో దూసుకెళ్లాయి. ఆటోమొబైల్, బ్యాంకింగ్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ రంగాల షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో ప్రధాన సూచీలు ఒక శాతానికి పైగా పుంజుకున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 989.94 పాయింట్లు (1.21 శాతం) ఎగబాకి 83,021.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 286.35 పాయింట్లు (1.14 శాతం) లాభపడి తిరిగి 25,514.30 స్థాయిని చేరుకుంది. ఆటో రంగ షేర్లు మార్కెట్ ర్యాలీకి ప్రధాన చోదక శక్తిగా నిలిచాయి. నిఫ్టీ ఆటో సూచీ ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 4 శాతానికి పైగా పెరిగి ట్రెండ్‌ను నడిపించింది. మారుతి సుజుకి, ఐషర్ మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు భారీ లాభాలతో ముందువరుసలో నిలిచాయి. అటు బ్యాంకింగ్ రంగం సైతం సరికొత్త చరిత్ర సృష్టించింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ జీవితకాల గరిష్ఠ స్థాయి 63,053.25ను తాకి సరికొత్త రికార్డు నమోదు చేసింది. పీఎస్‌యూ బ్యాంకులు, ఎఫ్ఎంసీజీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ షేర్లలోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) నిరంతర పెట్టుబడులు, అంతర్జాతీయంగా తగ్గుముఖం పట్టిన ముడిచమురు, రాగి ధరలు భారత మార్కెట్లకు బలమైన మద్దతుగా నిలిచాయి. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల ఆందోళనలతో ఐటీ రంగం కాస్త ఒత్తిడికి లోనైనప్పటికీ, దేశీయ డిమాండ్‌తో ముడిపడి ఉన్న రంగాలపై మదుపర్లు ఆసక్తి చూపించారు. సాంకేతికంగా నిఫ్టీ 25,500 స్థాయిని దాటి నిలకడగా కొనసాగితే రాబోయే రోజుల్లో 25,800 నుంచి 26,000 స్థాయిలను తాకే అవకాశం ఉందని, కింద వైపు 25,400 స్థాయి తక్షణ మద్దతుగా పనిచేస్తుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

రూ.7.5 లక్షల కోట్ల పండగ

పెళ్లిళ్ల సీజన్‌లో భారత ఆర్థిక వ్యవస్థకు సరికొత్త జోష్!

నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 వరకు 52 లక్షల వివాహాలు
దేశవ్యాప్తంగా రూ.7.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని సీఏఐటీ వెల్లడి
ఒక్క ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనే రూ.2.5 లక్షల కోట్ల మేర లావాదేవీల అంచనా
కొనుగోళ్లలో రూ.1.2 లక్షల కోట్లతో బంగారు ఆభరణాలదే అగ్రస్థానం
వేదికలు, హోటళ్లు, మండపాల ద్వారా మరో రూ.60 వేల కోట్ల ఆదాయం



భారతదేశంలో మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న పెళ్లిళ్ల సీజన్ దేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊపును తీసుకురానుంది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 వరకు కేవలం 25 రోజుల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా సుమారు 52 లక్షల వివాహాలు జరగనున్నాయని అంచనా. వీటి ద్వారా ఏకంగా రూ.7.5 లక్షల కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు నమోదవుతాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) అంచనా వేసింది. ఈ ముహూర్తాల సీజన్.. రిటైల్, తయారీ, ఆతిథ్యం, రవాణా రంగాలకు అతిపెద్ద చోదక శక్తిగా మారనుందని వ్యాపారుల సమాఖ్య వెల్లడించింది. పెళ్లిళ్ల కేవలం శుభకార్యాలుగానే కాకుండా వ్యాపారులు, తయారీదారులు, ఎంఎస్ఎంఈలు, చేతివృత్తుల కళాకారులు, సేవా రంగాలకు అండగా నిలిచే భారీ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందాయని సీఏఐటీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ స్పష్టం చేశారు. ఒక్క ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోనే దాదాపు 5 లక్షల వివాహాలు జరగనుండగా, అక్కడ ఏకంగా రూ.2.5 లక్షల కోట్ల మేర వ్యాపారం సాగుతుందని అంచనా వేశారు. ఈ మొత్తం రూ.7.5 లక్షల కోట్ల ఖర్చులో సుమారు రూ.4 లక్షల కోట్లు (54 శాతం) వస్తువులు, రిటైల్ కొనుగోళ్ల ద్వారా సమకూరనుండగా.. సర్వీసుల రంగం రూ.3.45 లక్షల కోట్ల వాటాను దక్కించుకోనుంది. వినియోగ వ్యయంలో సింహభాగం ఆభరణాలు, దుస్తులదే కానుంది. బంగారం, వజ్రాభరణాల కొనుగోళ్లు రూ.1.2 లక్షల కోట్లకు చేరనుండగా, వస్త్ర శ్రేణి రూ.90,000 కోట్ల వాటాతో తర్వాతి స్థానంలో నిలిచింది. గిఫ్ట్‌లు, ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్, స్వీట్లు కూడా భారీగా అమ్ముడుపోనున్నాయి. సేవల విభాగంలో క్యాటరింగ్ రంగానికి రూ.75,000 కోట్లు, కల్యాణ మండపాలు, బాంక్వెట్ హాళ్లు, హోటళ్లకు మరో రూ.60,000 కోట్ల వ్యాపారం సమకూరనుంది. గత కొన్నేళ్లుగా వివాహ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా విస్తరిస్తోంది. 2022లో రూ.3.75 లక్షల కోట్లుగా ఉన్న ఈ మార్కెట్ పరిమాణం ఏటేటా పెరుగుతూ ఈ ఏడాది రూ.7.50 లక్షల కోట్ల రికార్డు స్థాయికి చేరింది. అంతేకాకుండా, ఈ సీజన్ ద్వారా దాదాపు 1.25 కోట్ల మందికి తాత్కాలిక, పార్ట్‌టైమ్ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఆ బగ్ వల్లే అంత గందరగోళం..
మైక్రోసాఫ్ట్ వైఫల్యాన్ని ఒప్పుకున్న సత్య నాదెళ్ల

మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయంపై సీఈవో సత్య నాదెళ్ల విచారం
సమస్యను ముందే నివారించడంలో మరింత మెరుగ్గా ఉండాల్సిందన్న నాదెళ్ల
నిద్రాణంగా ఉన్న సాఫ్ట్‌వేర్ బగ్, భారీ ట్రాఫిక్ వల్లే సమస్య తలెత్తినట్లు వెల్లడి
టెస్టింగ్ దశలోనే లోపాన్ని గుర్తించి ఉండాల్సిందని నాదెళ్ల అంగీకారం
ఔట్‌లుక్, టీమ్స్, కోపైలట్, ఎంఎస్ 365 సేవలు దాదాపు రోజంతా స్తంభన



ఇటీవల మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవల్లో తలెత్తిన భారీ ప్రపంచవ్యాప్త అంతరాయంపై ఆ సంస్థ సీఈవో సత్య నాదెళ్ల విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో యూజర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఈ సమస్యను ముందే నివారించడంలో తాము మరింత మెరుగ్గా పనిచేసి ఉండాల్సిందని ఆయన అంగీకరించారు. సీఎన్‌బీసీతో మాట్లాడిన ఆయన.. సాఫ్ట్‌వేర్‌లో నిద్రాణంగా ఉన్న ఒక బగ్ ఒక్కసారిగా నిర్దిష్ట యూజర్ ట్రాఫిక్‌ను ఎదుర్కోవడంతోనే ఈ వ్యవస్థ కుప్పకూలిందని స్పష్టం చేశారు. టెస్టింగ్ ప్రక్రియలోనే ఇలాంటి లోపాలను గుర్తించడంలో విఫలమయ్యామని, ఒక చిన్న లోపం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు తీసుకుని ఉండాల్సిందని నాదెళ్ల పేర్కొన్నారు. గత వారం తొలుత ఔట్‌లుక్‌లో మొదలైన ఈ అంతరాయం.. ఆ తర్వాత క్రమంగా టీమ్స్, కోపైలట్, మైక్రోసాఫ్ట్ 365, షేర్‌పాయింట్, వన్‌డ్రైవ్ వంటి కీలక సేవలన్నింటికీ పాకింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులు దాదాపు ఒక రోజుకు పైగా సేవలందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రాథమిక నివేదికల ప్రకారం ఈ ఏడాది మొదట్లోనే సిస్టమ్‌లోకి ప్రవేశించిన ఈ సాఫ్ట్‌వేర్ బగ్‌తో పాటు, విపరీతమైన ట్రాఫిక్, సర్వర్ సామర్థ్యం తగ్గడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని తేలింది. అయితే దీని వెనుక ఎలాంటి సైబర్ దాడి ఆనవాళ్లు లేవని సంస్థ స్పష్టం చేసింది. ఈ పరిణామం మొత్తం టెక్ పరిశ్రమ ఎదుర్కొంటున్న విస్తృత సవాలును ప్రతిబింబిస్తోందని నాదెళ్ల విశ్లేషించారు. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత ద్వారా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, లోపాల గుర్తింపు వేగవంతమైనప్పటికీ.. ఆ ప్యాచ్‌లను అంతే వేగంగా పాత సాంకేతిక వాతావరణంలోకి చేర్చడం ఆపరేషనల్ రిస్క్‌లకు దారితీస్తోందని ఆయన హెచ్చరించారు. కొత్త అప్‌డేట్‌లను పాత వ్యవస్థలు తట్టుకోలేకపోవడం వల్ల ఇలాంటి అనుకోని సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.

తొలి రోజే న్యూజిలాండ్ రివర్స్ ఎటాక్
బుమ్రా దెబ్బకొట్టినా నిలబడ్డ కివీస్ మిడిలార్డర్!

తొలి రోజు ఆట ముగిసేసరికి న్యూజిలాండ్ స్కోరు 243/5
నికోల్స్ 113 నాటౌట్, ఫిలిప్స్ 94 నాటౌట్‌గా క్రీజులో
ఆరో వికెట్‌కు అజేయంగా 173 పరుగులు రాబట్టిన జోడి
70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన కివీస్‌ను ఆదుకున్న బ్యాటర్లు
బేసిన్ రిజర్వ్‌లో నికోల్స్‌కు ఇది ఐదో టెస్టు శతకం



బేసిన్ రిజర్వ్ వేదికగా భారత్‌తో ప్రారంభమైన తొలి టెస్టులో హెన్రీ నికోల్స్ అజేయ సెంచరీ, గ్లెన్ ఫిలిప్స్ మెరుపు బ్యాటింగ్‌తో న్యూజిలాండ్ పటిష్ఠ స్థితికి చేరుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేపట్టిన కివీస్ జట్టు ఓ దశలో భారత పేసర్ల ధాటికి 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో నికోల్స్, ఫిలిప్స్ జోడి తిరుగులేని పోరాట పటిమను కనబరిచి అజేయంగా 173 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 82 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసింది. నికోల్స్ 221 బంతుల్లో అజేయంగా 113 పరుగులు సాధించాడు. ఈ మైదానంలో ఆడిన 15 ఇన్నింగ్స్‌లలో అతనికిది ఐదో టెస్టు సెంచరీ కావడం విశేషం. మరోవైపు ఫిలిప్స్ 182 బంతుల్లో 94 పరుగులతో నాటౌట్‌గా నిలిచి త్రుటిలో శతకం చేజార్చుకునే పరిస్థితికి చేరినా, క్రీజులో పాతుకుపోయాడు. వీరిద్దరూ ఆఖరి సెషన్‌లో వికెట్ పడకుండా 100కు పైగా పరుగులు జోడించి భారత బౌలర్లపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. వ్యక్తిగత స్కోరు 102 వద్ద నికోల్స్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను దేవదత్ పడిక్కల్, రిషభ్ పంత్ సమన్వయ లోపంతో నేలపాలు చేసి లైఫ్ ఇచ్చారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 17 ఓవర్లలో 52 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా, అన్షుల్ కాంబోజ్ ఒక వికెట్, ఆకాశ్ దీప్ ఒక వికెట్ తీశారు. టామ్ బ్లండెల్ వికెట్‌ను కాంబోజ్ తీసినప్పటికీ, ఆ తర్వాత భారత బౌలర్లు కివీస్ జోడీని విడదీయలేకపోయారు. వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ వికెట్లు తీయడంలో విఫలమయ్యారు. ప్రారంభంలో పైచేయి సాధించిన భారత్‌ను నికోల్స్, ఫిలిప్స్ దెబ్బకొట్టడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి మ్యాచ్ ఆసక్తికరంగా మారింది.

సిరాజ్‌ను అందుకే తుది జట్టు నుంచి తప్పించాం..
కోచ్ కోటక్ వివరణ!

సిరాజ్‌ను పక్కనపెట్టడం ఏమాత్రం తప్పు కాదన్న అసిస్టెంట్ కోచ్ కోటక్
పిచ్ పరిస్థితులు, ఐదు రోజుల ఆటను దృష్టిలో ఉంచుకునే జట్టు ఎంపిక
సిరాజ్ ప్రపంచ స్థాయి బౌలరే అయినా పరిస్థితుల కోసమే తప్పించామని వెల్లడి
గడ్డి పిచ్‌పై ఇద్దరు సీమ్, ఇద్దరు స్వింగ్ పేసర్లతో బరిలోకి దిగిన భారత్
కివీస్ టాప్ ఆర్డర్‌లో నలుగురు లెఫ్ట్‌హ్యాండర్లు ఉండటంతో సుందర్‌కు చోటు



న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను తుది జట్టు నుంచి తప్పించడంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టతనిచ్చాడు. సిరాజ్ ప్రపంచ స్థాయి బౌలర్ అయినప్పటికీ, పిచ్ పరిస్థితులకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామన్నాడు. ఇందులో ఎలాంటి తప్పిదం లేదని అతడు గట్టిగా సమర్థించుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన కోటక్.. పేసర్ల ఎంపిక, జట్టు కూర్పు వెనుక ఉన్న వ్యూహాలను వివరించాడు. అనుభవజ్ఞుడైన సిరాజ్‌ను ఈ మ్యాచ్‌లో పక్కనపెట్టడం తప్పు కాదని కోటక్ స్పష్టం చేశారు. "నా దృష్టిలో ఇది ఏమాత్రం తప్పుడు నిర్ణయం కాదు. జట్టు యాజమాన్యం పిచ్ పరిస్థితులు, ప్రత్యర్థి బలాబలాలను అంచనా వేసి అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను బరిలోకి దించింది. ఇటీవల సిరాజ్ శ్రీలంకలో ఆడిన పరిస్థితులు వేరు, ఇక్కడి పరిస్థితులు వేరు. సిరాజ్‌కు ఎలాంటి సమస్యా లేదు. ఇది కేవలం పరిస్థితుల ఆధారంగా తీసుకున్న నిర్ణయం మాత్రమే" అని పేర్కొన్నారు. బేసిన్ రిజర్వ్ పిచ్‌పై దట్టమైన గడ్డి ఉండటం వల్ల వేగం, సీమ్, స్వింగ్ రాబట్టగల కాంబినేషన్‌కు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. ఇద్దరు సీమ్ బౌలర్లు, ఇద్దరు స్వింగ్ బౌలర్లు అవసరమనే ఉద్దేశంతోనే ఈ పేస్ దాడిని ఎంచుకున్నామన్నారు. కేవలం తొలి రోజు మాత్రమే కాకుండా ఐదు రోజుల ఆటను దృష్టిలో పెట్టుకుని బౌలర్లను ఎంపిక చేశామని వివరించారు. యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ వేగం తగ్గడంపై స్పందిస్తూ.. మూడో స్పెల్‌లో కాస్త వేగం తగ్గినా ఆరంభంలో మంచి వేగంతోనే బౌలింగ్ చేశాడని కోటక్ వెనకేసుకొచ్చారు. పిచ్‌పై గడ్డి ఉన్నప్పుడు బంతి నెమ్మదిగా వస్తే బ్యాటర్లకు షాట్లు ఆడే సమయం దొరుకుతుందని, అందుకే పేస్ చాలా కీలకమని పేర్కొన్నారు.

స్పోర్ట్స్

'టైమ్ 100 నెక్స్ట్-ఇండియా'
జాబితాలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

మారుతున్న భారతదేశానికి వైభవ్ ప్రతీక అంటూ ఆయుష్మాన్ ప్రశంసలు
విభిన్నంగా ఆలోచించేవారికే భవిష్యత్తు సొంతమని పేర్కొన్న నటుడు
జాబితాలో నిలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ ఛాంపియన్ డి.గుకేశ్
క్రీడాకారులు సానియా మీర్జా, లవ్లీనా, మీరాబాయి చానులకు సైతం స్థానం
దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే 100 మందితో కూడిన ప్రత్యేక జాబితా



భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును దక్కించుకున్నాడు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న 100 మంది అసాధారణ యువ నాయకులు, ఎదుగుతున్న ప్రతిభావంతులతో ప్రతిష్ఠాత్మక 'టైమ్' పత్రిక రూపొందించిన తొలి 'టైమ్ 100 నెక్స్ట్ – ఇండియా' జాబితాలో వైభవ్‌కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా యువ బ్యాటర్‌ను ఆకాశానికెత్తుతూ ఒక ప్రత్యేకమైన నోట్‌ను రాశారు. వైభవ్ మారుతున్న నవ భారతానికి అసలైన ప్రతీక అని కొనియాడారు. మైదానంలో బ్యాట్ పట్టుకుని వైభవ్ బంతిని బాదుతున్నప్పుడు, విభిన్నంగా ఆలోచించే వారికే భవిష్యత్తు సొంతమని గుర్తుచేస్తాడని ఆయుష్మాన్ పేర్కొన్నారు. అతడు కేవలం క్రీడా విస్మయం మాత్రమే కాదని, అంతకుమించి ఎంతో విశిష్టమైన వ్యక్తిత్వమని ప్రశంసించారు. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడని, ఏడాది వ్యవధిలోనే రికార్డు స్థాయి ప్రదర్శనలతో దూసుకుపోతున్నాడని గుర్తుచేశారు. ప్రతిభ అనేది ఎక్కడి నుంచైనా పుట్టుకొస్తుందని చెప్పడానికి వైభవ్ ప్రయాణమే నిదర్శనమని, అతడి విజయాలు కోట్ల మంది భారతీయులకు పెద్ద కలలు కనే ధైర్యాన్ని ఇస్తాయని ఆయుష్మాన్ కొనియాడారు. అతడి అసలైన విజయం పరుగులు చేయడంలో మాత్రమే కాదని, అసాధారణ స్థాయికి ఎదిగే స్వేచ్ఛ దొరికినప్పుడు ఏం జరుగుతుందో చూపించాడని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో వైభవ్‌తో పాటు భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, బాక్సర్ లవ్లీనా బోర్గొహైన్, వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, ప్రపంచ చెస్ ఛాంపియన్ డి. గుకేశ్, మాజీ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, భారత మహిళా హాకీ జట్టు గోల్‌కీపర్ సవితా పునియా, ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేతలు విత్య రామ్‌రాజ్, కుకుమ్ మోహోద్ కూడా చోటు దక్కించుకున్నారు.